TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 27

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | సోమవారం 06 మే 2024 | పేజీలు 5



## మహిళలను అవమానపరుస్తున్న కేసీఆర్

ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరగడం నచ్చడం లేదా..?

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

4



## నేడు కరీంనగర్‌కు నారాయణ, చాడ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో సోమవారం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి, మండల కార్యదర్శుల, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యుల అలాగే ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి హాజరవుతున్నట్లు సీపీఐ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ లౌకిక శక్తుల ఏకీకరణ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమిలో సిపిఐ భాగస్వాములై ఉన్నందున కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గంలో సీపీఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపును ఆకాంక్షిస్తూ కరీంనగర్‌లో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ శ్రేణులకు నారాయణ వెంకటరెడ్డి దిశా నిర్దేశం చేయనున్నట్లు వెంకటస్వామి తెలిపారు.

## భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేసే ప్రసక్తే లేదు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మిగిలేది గాడిదగుడ్డే

గాడిద గుడ్డు మీదున్న శ్రద్ధ 6 గ్యారంటీల అమలుపై ఎందుకు లేదు రేవంతన్నా?

కాషాయ కార్యకర్తలు ఉరికించి కొడతారు.. జాగ్రత్త

కేసీఆర్ ఓ తుపాకీ రాముడు.. మళ్లీ మాయమాటలు చెబుతున్నడు

గంగాధర స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి




'రిజర్వేషన్ల రద్దుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు సవాల్ చేస్తున్నా. మేం ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లను రద్దు చేయబోం. భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా. ఇక్కడున్న ప్రజలంతా దేవుడిమీద ప్రమాణం చేసి రిజర్వేషన్లు రద్దు కావని చెబుతున్నారు. మరి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా కాంగ్రెస్ నేతలకు' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు హాజరయ్యారు. వేలాది మందితో గంగాధర చౌరస్తా కిక్కిరిపోయింది. ఈ మీటింగ్‌కు మాజీ మంత్రులు ఇనుగాల పెద్దిరెడ్డి, సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయబోమని చేతులు చాచి దేవుడి సాక్షిగా ప్రమాణం చేశారు.. వంద రోజుల్లో 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తుంటే ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల తరువాత మిగిలేది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు.

మిగతా 2





### భగవంతుడి సాక్షిగా

# ప్రమాణం చేస్తున్నా..

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చొప్పదండి)**

'రిజర్వేషన్ల రద్దుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు సవాల్ చేస్తున్నా. మేం ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లను రద్దు చేయబోం. భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా. ఇక్కడున్న ప్రజలంతా దేవుడిమీద ప్రమాణం చేసి రిజర్వేషన్లు రద్దు కావని చెబుతున్నారు. మరి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా కాంగ్రెస్ నేతలకు' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు హాజరయ్యారు. వేలాది మందితో గంగాధర చౌరస్తా కిక్కిరిపోయింది. ఈ మీటింగ్‌కు మాజీ మంత్రులు ఇనుగాల పెద్దిరెడ్డి, సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయబోమని చేతులు చాచి దేవుడి సాక్షిగా ప్రమాణం చేశారు.. వంద రోజుల్లో 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తుంటే ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల తరువాత మిగిలేది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదేపదే గాడిద గుడ్డును చూపిస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం కాదేమోనని, గాడిద గుడ్డే ఆ పార్టీ గుర్తుగా మార్చుకున్నారేమోననే అనుమానం ప్రజల్లో నెలకొందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ హస్తం ప్రజల పాలిట భస్మాసుర హస్తంగా మారిందన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నేను అడుగుతుంటే 'గాడిద గుడ్డు' చూపిస్తున్నడు. రేవంతన్నా... గాడిదగుడ్డు, గుండు సున్నాల మీద ఉన్న శ్రద్ధ 6 గ్యారంటీలపై ఎందుకు లేదు? ఇయాళ కాంగ్రెస్ నేతలు ఎన్నికల్లో తిరుగుతుంటే.. ప్రజలు 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీస్తుంటే... చర్చను దారి మళ్లించేందుకు గాడిద గుడ్డును తెరమీదకు తెస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామన్నారని, ఇచ్చారా అని ప్రశ్నించారు. రేవంతన్న తీరు చూస్తుంటే.. కాంగ్రెస్ గుర్తు గాడిద గుడ్డుగా మారిందా? కాంగ్రెస్ హస్తం గుర్తు ప్రజల నెత్తిన భస్మాసుర హస్తంగా మారిందని గాడిద గుడ్డుగా మార్చారా?' అని అన్నారు. నరేంద్రమోదీని, అమిత్ షాను అసభ్యంగా మొరుగుతున్న కాంగ్రెస్ నేతల్లారా?.. శ్రీరాముడిని హేళన చేస్తున్న కాంగ్రెస్ నేతల్లారా... ఇంగిత జ్ఞానం లేకుండా అడ్డగోలుగా మాట్లాడతారా? తెలంగాణ ప్రజలారా.. ఆలోచించండి. సీఎం ఎట్లా మాట్లాడుతున్నరో... ఆయన మనుషులు కూడా అట్లనే మాట్లాడుతున్నరు.. ఇట్లనే చేస్తే బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస నేతలను ఉరికించి కొడతారు.. జాగ్రత్త. అసలు రాముడంటే మీకెందుకంత భయం? దేవుడంటే భయపడేది సైతాన్లు, రాక్షసులే. మేం బరాబర్ రాముడి వారసులమే' అని అన్నారు. 'రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు సవాల్ చేస్తున్నా.. ఇక్కడున్న ప్రజలంతా చేతులు లేపండి.. మేం ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లను రద్దు చేయబోమని భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా. కాంగ్రెస్ నేతలారా... ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా? మీకు.. కాంగ్రెస్ నేతలు నా సవాల్‌ను స్వీకరించాలి' అని అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లు ఇచ్చింది మోదీ. చట్టసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసే బిల్లును ఆమోదించింది మోదీ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తూ.చ తప్పకుండా అమలు చేయడమే కాకుండా ఉన్నత పదవుల్లో ఆయా వర్గాలకే ప్రాధాన్యతనిస్తున్న మోదీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తుండటం సిగ్గు చేటు' అని అన్నారు. బొడిగె శోభ మాట్లాడుతూ.. సంజయన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంత ఊపు అసెంబ్లీ ఎన్నికల్లో లేకపోవడం బాధేస్తోందని, సంజయన్న గెలిచినంక మళ్లీ బీజేపీకి మంచిరోజులొస్తాయని, కాషాయం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉందని, సంజయన్నకు తెలంగాణలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని' కోరారు. అలాగే ఉదయం అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్‌ను కలిశారు.

## పదో తరగతి టాపర్‌కు ప్రోత్సాహం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

ఇటీవల వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని 9.5 జీపీఏ సాధించి పబ్బతి అపరంజి టాపర్‌గా నిలిచింది. ఆ విద్యార్థినికి ప్రోత్సాహకంగా పది వేల రూపాయల నగదును కల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దారం లక్ష్మీ తిరుపతి రెడ్డి కుమారుడు డాక్టర్ అశోక్ రెడ్డి ఆదివారం అందజేశారు.



# బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదు

## బెజంకి జడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

తనకు రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని, తాను పార్టీని వీడుతున్నట్లు గిట్టని వారు దుష్ప్రచారం చేస్తున్నారని, బీఆర్ఎస్‌లోనే తాను కొనసాగుతున్నానని, బెజ్జంకి జడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి తేల్చి చెప్పారు. ఆదివారం 'తెలంగాణ క్యాపిటల్ న్యూస్'తో మాట్లాడుతూ తాను వ్యక్తిగత కారణాల వల్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వంలో పాల్గొనలేకపోయానే తప్ప, ఇతరత్రా రాజకీయ కారణాలు ఏమీ లేవని స్పష్టం చేశారు. సోమవారం నుండి ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని, ఈ పార్లమెంటు ఎన్నికలలో బెజ్జంకి మండలంలో మెజారిటీ ఓట్లను తామే సాధించగలమని చెప్పుకున్నారు. కొందరు వ్యక్తులు అదేపనిగా తమపై ఇతర పార్టీ నేతలతో సమావేశాలు జరిపామని, దుష్ప్రచారం చేయడం తగదని, ఇప్పటికైనా ఆ ప్రచారాన్ని పరిసమాప్తం చేయాలని తెలిపారు. తనకు రాజకీయంగా అవకాశాలను బీఆర్ఎస్ పార్టీ ద్వారానే పొందానని, తాను సర్పంచ్‌గా, జడ్పీటీసీగా బీఆర్ఎస్ పార్టీ అండతోనే కాగలిగానని, కడవరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని చెప్పుకున్నారు. తనకు బీఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలు చిన్నచూపు చూడడం లేదని, తనకు అందరితో మెరుగైన సంబంధాలే ఉన్నాయని, కొందరు వ్యక్తులకు మాత్రమే తాను దూరంగా ఉన్నానని బీఆర్ఎస్ పార్టీకి మాత్రం కాదని చెప్పుకున్నారు.

# వెలిచాల సతీమణి ప్రచారం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సతీమణి రేఖ, వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం పలు వ్యాపార, వాణిజ్య సముదాయాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉందని, కేంద్రంలో కూడా ప్రభుత్వం ఏర్పరుస్తుందని, మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, చేతి గుర్తుకు ఓటు వేయాలి అని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల అనంతరం బెజ్జంకి మండలం కరీంనగర్ జిల్లాలో కలవడం జరుగుతుందని, ఈ విషయాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగిందని, సీఎం స్పష్టంగా హామీ ఇచ్చారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని రాబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వి జయఢంకా మోగించడం ఖాయం అని ఆయన పేర్కొన్నారు. బండి సంజయ్ బెజ్జంకి లక్ష్మీనరసింహ స్వామి అభివృద్ధికి ఏమి చేశారో తెలపాలని, కనీసం బ్రహ్మోత్సవాల్లో సైతం పాల్గొనలేదని, 15 కోట్ల నిధులను ఇస్తానన్న బీఆర్ఎస్ పా ర్టీ హామీ ఏమైందని ఆయన సూ టిగా ప్రశ్నించారు. వారితోపాటు ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ తిరుపతి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య, ద్యావనపెల్లి మంజుల, రజితారావు, రావుల నరసయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, డివీ రావు, మెట్ట నాగరాజు, రోడ్డ మల్లేశం, భోనగం లక్ష్మీనారాయణ, రాజేశం, అంజి ఇస్కిల్లా ఐలయ్య, కొంకటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో చేరిక

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:**

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో పలువురు బిఆర్ఎస్, బిజెపికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన కవ్వంపల్లి సమక్షంలో అనంతారం మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, ఎంపీటీసీ తీగల పుష్పలత, పత్తికుంటపల్లె తాజా మాజీ సర్పంచ్ చింతలపెల్లి రవీందర్ రెడ్డి, చిక్కుడువాని పల్లె ఉప సర్పంచ్ కనుకయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ వెంకటేష్, పలువురు బీజేపీ, బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు.

# పొత్తూరులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వినోద్ కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు శేఖర్, ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, బండారి పరశురాముల గౌడ్, రవీందర్ రెడ్డి, కదురు రవి, పట్నం స్వామి, గుంటి ఆంజి, నరసయ్య, దయ్యాల మల్లేశం, ఆంజనేయులు, వేణు, శ్రీనివాస్, మహేందర్, తిరుపతి సతీష్,రాజు, గుంటి మధు పాల్గొన్నారు.



GENERAL NEWS



# మహిళలను అవమానపరుస్తున్న కేసీఆర్

## ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరగడం నచ్చడం లేదా..?

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హుజూరాబాద్:**

'ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇస్తే బస్సుల్లో మహిళలు శికలు పట్టుకుంటున్నరని కేసీఆర్ అంటున్నారు. మహిళలను కేసీఆర్ అవమానపరుస్తున్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇవ్వడం కేసీఆర్‌కి ఇష్టం లేదు.. ఎందుకు వ్యతిరేకిస్తున్నారు' అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. హుజురాబాద్ మండల కేంద్రంలోని మార్కెట్ చౌరస్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావును గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఇవ్వని రేషన్ కార్డులను మా ప్రభుత్వం ఎన్నికలు పూర్తి కాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ దగ్గర ఉన్నాయి.. ఎన్నికలు పూర్తికాగానే ఇస్తామని చెప్పారు. 10 ఏళ్లుగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.. ఎన్నికలు పూర్తికాగానే కొత్త పెన్షన్లు ఇస్తాం.. ఇప్పుడున్న పెన్షన్లు 4000 రూపాయలకు పెంచుతామని, ఉద్యోగ సంఘాల, జర్నలిస్ట్‌ల, కుల సంఘాల జేఏసి పెట్టుకొని సకలజనుల తెలంగాణ కోసం కొట్లాడితే.. అధికారంలో ఉన్న పార్టీ పార్లమెంట్ సభ్యులుగా మేము కొట్లాడితే.. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యే సమయంలో లేని కేసీఆర్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ కోసం కొట్లడినా అని చెబుతున్నాడని అన్నారు. సోనియా గాంధీ గారి నాయకత్వంలో తెలంగాణ తెచ్చినమని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని విమర్శించారు. బీజేపీ బిఆర్ఎస్‌లకు ఓటు వేసి వృథా చేసుకోవద్దని కోరారు. బండి సంజయ్ రాముడు ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని, 10 ఏళ్లలో బీజేపీ ఏం చేసింది.. 5 ఏళ్లలో ఎంపిగా ఉండి నియోజకవర్గానికి ఏం చేశావు అని ప్రశ్నించారు. తాను ఎంపిగా మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, హుజురాబాద్ మున్సిపాలిటీ చేసినం.. అని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా దేశాభివృద్ధి

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే దేశాభివృద్ధిలో పురోగతి సాధించవచ్చని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని అనంతారం, చిక్కుడువానిపల్లి, రామోజీపేట, పెద్దలింగాపూర్, దాచారం, తెనుగువానిపల్లి, సిరికొండ, అంతగిరి గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ళుగా దేశాన్ని దోచుకుంటున్న దొంగలకు బుద్ధి చెప్పాలని, ఇక్కడ ఎంపీగా పోటీ చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు గతంలో ఎంపీగా గెలిచి ఏమి అభివృద్ధి చేయని వాళ్ళని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని గ్రామాల్లో ఓటు అడుగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అదేవిధంగా దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా అభివృద్ధిని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. దేశంలో మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేస్తున్న దుష్టశక్తులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న సౌమ్యుడు, విద్యావేత్త వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజరితో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి, పెద్దలింగపూర్ ఎంపీటీసీ కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు వినయ్ కుమార్, మాజీ ఎంపీపీ ఐలయ్య, సీనియర్ నాయకులు పాశం రాజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆనందరెడ్డి, ఆకుల సత్యం, మహేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

మండల కేంద్రమైన బెజ్జంకిలోని 9, 10 వార్డులలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ, కరపత్రాలను పంచుతూ, కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ , ప్రచారాన్ని ఆదివారం నిర్వహించినారు . మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ద్వారానే సాధ్యమవుతుందని వారు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిచెట్టు భూమయ్య, లింగాల మల్లయ్య, బోనగిరి గంగారం, ఆనంద్, నవీన్, లింగాల బాబు, వేముల పోచయ్య, సోమని బాలయ్య, అంతగిరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

GENERAL NEWS

# రామ భజనలు తప్ప.. అభివృద్ధి లేదు..

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

గుడులు, గోపురాలు, అంటు రామభజనలకే బండి సంజయ్ కుమార్ పరిమితం అయ్యారు తప్పా, ఏనాడూ ఈ ప్రాంతాన్ని సందర్శించిన పాపాన పోలేదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. ఆయన ఆదివారం బెజ్జంకి మండలంలోని తోటపల్లి, బేగంపేట, కల్లెపల్లి, గుండారం గ్రామాలలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన కార్నర్ సమావేశాలలో ప్రసంగించారు. యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు విఫలం చెందాయని, రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 37 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఎన్నికల కోడ్ అనంతరం మరో లక్షా డెబ్బై వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడనుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులను తీసుకొని రావటంలో రాష్ట్ర బీజేపీ నేతలు విఫలం చెందారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలంతా బిజెపి, బీఆర్ఎస్‌లకు ఎందుకు ఓటేయాలో ఒక్కసారి ఆలోచించాలని కోరినారు. బీఆర్ఎస్ నేతలంతా భూకబ్జాదారులుగా మారిపోయారని వారు చేసిన కబ్జాలు, చెరువు భూములను, ఇతరత్రా భూములను అన్నిటిని తిరిగి స్వాధీన పరుచుకొని పేద ప్రజలకు పంపిణీ తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయనుందన్నారు. బేగంపేట గ్రామం నుండి తరలిపోయిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరింప చేయనున్నట్లు తెలిపారు. అలాగే పశువుల ఆసుపత్రిని సైతం తిరిగి ప్రారంభించగలరని హామీని ఇచ్చారు. పేద ప్రజలకు అండగా తోడుగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని చేతి గుర్తుకు ఓటు వేసి రాజేందర్రావు ను గెలిపించాలని ఆయన కోరినారు. బెజ్జంకి మండలాన్ని తిరిగి పార్లమెంట్ ఎన్నికల అనంతరం కరీంనగర్లో కలపబోతున్నట్లు స్పష్టమైన హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి , పోతిరెడ్డి రాజశేఖర్రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చందర్రావు, గుండా అమరేందర్ రెడ్డి, అక్కరవేణి పోచయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, ధోనే వెంకటేశ్వరరావు, బోనగం లక్ష్మినారాయణ కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి రమేష్, జయరాములు, సోమరాం రెడ్డి, మహంకాళి బాబు, ప్రవీణ్ మెట్ట నాగరాజు మానాల రవి తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరికలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:**

గన్నేరువరం మండలంలోని పారువెల్ల, మాదాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ బలరాం రెడ్డి,చెక్కిల్ల చంద్రయ్య, రవీందర్, రాజిరెడ్డి, మార్గం స్వామితో పాటు సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి అధ్వర్యంలో దేశం అభవృద్ధి చెందుతుందన్నారు. బీజేపీ పార్టీతోనే భారత్ దేశ భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీజేపీ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.





## జోరుగా బీజేపీ నాయకుల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:**

గన్నేరువరం మండలంలో జోరుగా బీజేపీ నాయకుల ప్రచారం నిర్వహిస్తున్నారు. గన్నేరువరంతోపాటు చొక్కారావుపల్లి, జంగపల్లి, పరువెళ్ళ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం పథకాల ప్రజలకు వివరిస్తూ నాయకులు అరికాంతపు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా గడపగడపకూ ప్రచారం చేశారు. మోడీ చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకవెళ్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుంది అంటు మరొక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. భారతదేశం సుస్థిరంగా బలంగా ఉండాలంటే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని కోరారు, ఆర్టికల్ 370 రద్దు, జమ్మూ కాశ్మీర్ లో శాంతి బీజేపీతో సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ సభ్యులు గుండ్రెడ్డి వెంకటరెడ్డి, మునిగంటి సత్తయ్య,మచ్చ బాలరాజు, మచ్చ సాయి కృష్ణ,బూర నర్సయ్య, బూర లక్ష్మీరాజం, అన్నాడి రాజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992